RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 274 బుధవారం, ఫిబ్రవరి 25 2026, పేజీలు - 8 వెల : 3/-




# రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో

## నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు.'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలు లో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు.' రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

# డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు



**హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపో యారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు.కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేశాడు : డీజీపీ1978లో జగిత్యాల జైత్రయాత్రతో తిరుపతి ఆకర్షితుడయ్యాడు1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో తిరుపతి చేరాడు : డీజీపీ1984లో గణపతి సూచనలతో మల్లా రాజిరెడ్డి, తిరుపతి దండకారణ్యానికి వెళ్లారు : డీజీపీమహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారు : డ తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడు : డీజీపీ2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా దేవ్‌జీ పదోన్నతి పొందాడు : డీజీపీమావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా దేవ్‌జీ నియమితుడయ్యాడు2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ బాధ్యతలు చేపట్టాడువేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారుపొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారు మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారుమల్లా రాజిరెడ్డి స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మం. శాస్త్రుపల్లి గ్రామంమల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యం : డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారు : డీజీపీఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారుమల్లా రాజిరెడ్డి.. 1974లో ఆర్ఎస్‌యూలో చేరారు : డీజీపీకిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల మల్లా రాజిరెడ్డి ఆకర్షితుడయ్యారు : డీజీపీ 1980లో ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు : డీజీపీ

## రూ.12,236 కోట్లతో రైల్, మెట్రో, ఎయిర్ పోర్ట్

# ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



**న్యూఢిల్లీ:** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నూతన పీఎంఓ బిల్డింగ్ సేవా తీర్థ్‌లో మంగళవారంనాడు మంత్రివర్గం సమావేశమైంది. కేరళ పేరు మార్పుతో సహా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సమావేశానంతరం ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు తెలిపారు.కేరళ పేరును కేరళంగా మార్చే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, పేరు మార్పు బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదానికి పంపుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తరువాత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని చెప్పారు.మరిన్ని కీలక నిర్ణయాల.రూ. 12,236 కోట్ల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాలు, విధానపరమైన నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో రైల్వేలు, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, ఏవియేషన్, మౌలికసదుపాయాల కల్పన వంటివి ఉన్నాయి. విద్యుత్ రంగం సంస్కరణలపై కూడా విధానపరమైన నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, ఏవియేషన్, మౌలికసదుపాయాల రూ. 5.236 కోట్ల అంచనా వ్యయంతో గోండియా-జబల్‌పూర్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ. 2,668 కోట్ల పెట్టుబడితో పునరాఖ్-కియుల్ మధ్య 3,4వ రైల్ లైన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ. 1,168 కోట్ల అంచనా వ్యయంతో గమారియా-చాందిల్ మధ్య 3,4వ రైల్వే లైన్ నిర్మాణానికి, రూ. 1,667 కోట్లతో శ్రీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌కు సమ్మతి తెలిపింది.

# దేశవ్యాప్తంగా

## బాలికలకు ఉచితంగా HPV వ్యాక్సినేషన్




**న్యూ ఢిల్లీ :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌టీకాను దేశవ్యాప్తంగా అందించేందుకు నిర్ణయించింది. జాతీయ టీకా కార్యక్రమంలో భాగంగా 14ఏళ్ల వయస్సున్న బాలికలకు హెచ్?పీవీ టీకా అందించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ భారీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది బాలికల ప్రాణాలను కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రహిత భారతాన్ని నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా

# చర్చించే దమ్ము సీఎంకు ఉందా




**వరంగల్, ఫిబ్రవరి 24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. (మంగళవారం) వరంగల్‌లో నిర్మాణం లో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము విజిట్ చేసిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు.గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు.

# దోమల ఫాగింగ్‌లో భారీ స్కాం


## పంపకాల్లో తేడా రావడంతో




**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** జీహెచ్ఎంసీ పరిధిలో దోమల ఫాగింగ్ వ్యవహారంలో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఫాగింగ్ చేసే సిబ్బంది మధ్య పంపకాల్లో తేడాలు రావడంతో స్కాం బయటపడింది. ప్రతి ఏటా దోమల నియంత్రణకు ప్రభుత్వం రూ. 32 కోట్లు ఖర్చు చేస్తోంది. బల్దియా ఉన్నతాధికారులు దోమల ఫాగింగ్ కోసం మల్కాజిగిరి సర్కిల్‌కి రోజూ 84 లీటర్ల డీజిల్ కేటాయించారు. 84 లీటర్లలో కేవలం 24 లీటర్ల డీజిల్‌తో దోమల ఫాగింగ్ చేసి.. మిగతా డీజిల్ పక్కదారి పట్టించారు ఎంటమాలజీ సిబ్బంది. పెట్రోల్ బంక్‌కి లీటర్ డీజిల్‌కి పది రూపాయల కమీషన్ ఇచ్చి.. మిగతా డబ్బులు తీసుకున్నారు.ఫాగింగ్ చేసే సిబ్బందికి ప్రతి నెలా 5 వేల రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు సూపర్ వైజర్, ఏఈ, ఎస్ఈ పంచుకున్నారు. సూపర్ వైజర్ ఫాగింగ్ సిబ్బందికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపారు. విషయం బయటకి తెలియడంతో ఉన్నతాధికారులు సూపర్ వైజర్‌ను తీసేశారు. పంపకాల్లో తేడా వచ్చి విషయం బయట పెట్టిన ఫాగింగ్ చేసే వర్కర్‌ను.. ఇతర సిబ్బంది, ఎంటమాలజీ అధికారులు బెదిరించారు.ఎంటమాలజీలో డీజిల్ పక్కదారి పడుతోందని తెలియడంతో.. అధికారులు గత మూడు నెలల నుంచి డీజిల్‌లో మెలాథిన్ కెమికల్‌ను కలిపి ఇస్తున్నారు. ఇప్పుడు డీజిల్ అమ్ముకునే ఛాన్స్ లేకపోవడంతో ఫాగింగ్ చేయకుండా పని తప్పించుకోవడానికి మెలాథిన్ కెమికల్ కలిపిన డీజిల్‌ను సిబ్బంది డ్రైనేజీలో పారబోస్తున్నారు. ఏటా రూ. 32 కోట్లు ఖర్చు చేస్తున్నా.. నిధులు భారీగా పక్కదారి పడుతుండటంతో నగరవాసులకు దోమల బెడద తప్పటం లేదు.

# తిరుమల లడ్డూ వివాదం

## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు!



**అమరావతి :** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందనే అంశంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా అనేక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా కల్తీ నెయ్యి సరఫరా వెనుక ఒక పెద్ద 'సిండికేట్' పనిచేసిందని, సుమారు 59.71 లక్షల కేజీల నెయ్యిని కల్తీ చేసి, దాదాపు 234.51 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకున్నారని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు.ఈ కల్తీ వ్యవహారంలో కేవలం నాణ్యత లోపించడమే కాకుండా, ప్రమాదకరమైన రసాయనాలను వాడటం అత్యంత ఆందోళనకరమని సీఎం పేర్కొన్నారు. తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేస్తున్నారంటేనే దాని వెనుక ఏదో కుట్ర లేదా అవినీతి ఉంటుందని గ్రహించాలని ఆయన అన్నారు. ఇంత జరుగుతున్నా గత పాలకులు తప్పును ఒప్పుకోకుండా బుకాయిస్తున్నారని, గతంలో పనిచేసిన ఇద్దరు టీటీడీ చైర్మన్లే కల్తీ జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారని చంద్రబాబు గుర్తుచేశారు.గత ప్రభుత్వం కేవలం ప్రసాదం విషయంలోనే కాకుండా, తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా అనేక చర్యలకు పాల్పడిందని సీఎం విమర్శించారు. ఆర్టీసీ బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం చేయడం నుంచి, రామతీర్థంలో విగ్రహాల ధ్వంసం వరకు అన్నిటినీ ఆయన ప్రస్తావించారు. తప్పు చేసిన వారు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, ఎదురు దాడి చేయడం సరికాదని మండిపడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు

# ఏపీ క్యాబినెట్ కీలక భేటీ

## 55 అజెండా అంశాలపై చర్చ!



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో అత్యంత కీలకంగా ప్రారంభమైంది. రాష్ట్ర భవిష్యత్తును మార్చే దిశగా దాదాపు 55 అంశాలతో కూడిన భారీ అజెండాపై ఈ భేటీలో సుదీర్ఘ చర్చ జరగనుంది. నిజానికి మొదట 36 అంశాలే అనుకున్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మరికొన్ని కీలక అంశాలను అదనంగా చేర్చారు. ప్రధానంగా కొత్త పరిశ్రమలు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కనిపిస్తోంది.రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఇటీవల 'పెట్టుబడుల ప్రోత్సాహక మండలి' తీసుకున్న నిర్ణయాలకు ఈ సమావేశంలో అధికారికంగా పచ్చజెండా ఊపనున్నారు. ముఖ్యంగా విశాఖపట్నంలో సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులపై కూడా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోనున్నారు.పరిపాలనలో వేగం పెంచేందుకు ప్రభుత్వం మరో కీలక అడుగు వేయబోతోంది. ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు 'సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్' పేరుతో కొత్త మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కేవలం పాత పథకాలే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త విధానాలను రూపొందించడమే ఈ కేబినెట్ భేటీ ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 280 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు, చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించక వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు ) జవీ=ఖీ - గూజ మంజూరి పత్రాలను అనంత్ చారి కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026' జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నాయకులు.

**- బూత్ స్థాయి బలోపేతమే లక్ష్యంగా జిల్లా స్థాయి శిక్షణ తరగతులు -- నేతల దిశానిర్దేశం**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**రాబోయే రాజకీయ సమరానికి సన్నద్ధమవుతూ భారతీయ జనతా పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కసరత్తు ప్రారంభించింది. మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026' జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటెల రాజేందర్ , మల్లారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ మూల సిద్ధాంతాలైన ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలంటే బూత్ స్థాయి వ్యవస్థ బలపడాలని వారు స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన పార్టీ ప్రతినిధులు, శ్రేణులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పార్టీ కార్యాచరణపై సమగ్ర అవగాహన పొందారు. ఎన్నికల దృష్ట్యా బూత్ కమిటీల బలోపేతం, డోర్-టు-డోర్ ప్రచారం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించబడినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు , రావుల పృథ్వీ, చక్రధర్, భాస్కర్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుండి నగర స్థాయి వరకు విస్తరించే దిశగా సమన్వయంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపిన ఈ శిక్షణ మహా అభియాన్, కుత్బుల్లాపూర్‌లో బీజేపీ రాజకీయ కదలికలకు కొత్త ఊపునిచ్చిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం ముఖ్యమంత్రిని కలిసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తావ తెలంగాణా డైలీ న్యూస్ /**.కంటోన్మెంట్ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి పనులకు నిధుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా నియోజకవర్గంలో మహిళా భవన్, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు,బోర్ వెల్ ల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రి గారిని కోరారు.స్పందించిన ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని,నిధుల విడుదలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు.

# మీ ఆలోచనే మీకు పెట్టుబడి

**- గీతంలో నిర్వహించిన ముఖాముఖిలో వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో వెల్లడి**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేథో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్ధమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు.ఆరెంజ్ ఎకానమీ అనే భావనను వివరిస్తూ, దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు. వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు.దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం, సహచరులతో సహకరించడం, జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. ఏ వ్యక్తీ ఒంటరిగా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించలేడని ఆయన పునరుద్ఘాటించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో విద్యార్థులు తక్షణమే స్పందించడం నేర్చుకోవాలని, నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్ (భీూజుూ) వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.మానవ మెదడుకు పరిమితి ఉందంటూ, ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపరచమంటూ ప్రోత్సహించారు. విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైతే, ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు. మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు.ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ ముఖాముఖిలో ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

## సమిష్టి సహకారంతో ఇంద్రేశంను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**







**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి


**రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ రావు.**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**
ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ పోలీస్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## బంజారా సేవ్ సంఘ్ అధ్యక్షులను సన్మానించినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి






**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో మండల్ అధ్యక్షులు గా రాత్లావత్ గోపి నాయక్ ని కూకట్పల్లి మండల్ అధ్యక్షునిగా మరియు బాలానగర్ మండల్ అధ్యక్షులు గా రాత్లావత్ వెంకటేష్ ప్రసాద్ నాయక్ ను నియామకాపత్రం అందించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు దీరావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొని ముఖ్య అతిధిగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో, రాష్ట్ర కార్యదర్శి దశరథ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మూడవత్ కిషన్ నాయక్, ఉప అధ్యక్షులు మారుతి కాలనీ శ్రీనివాస్ నాయక్, యూత్ అధ్యక్షులు మేఘవత్ బద్రు నాయక్, మూడవత్ భాస్కర్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రజాపాలనా లో ఎన్నడూ లేని ప్రదర్శకత.. ఎంపిఆర్

**- కాంగ్రెస్ పార్టీ ఎం పి ఆర్ సమక్షం చేరినా సోమ భావన గౌడ్,నాయకులు.**






**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఈరోజు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.నాచారం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సోమ భావన గౌడ్, తన అనుచరులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాచారంలోని వైజయంతి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. భావన గౌడ్, ఆమె అనుచరులను పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులుభీమ్, మహేంద్ర, ఫిరోజ్ ఖాన్, శేషు కుమార్, గణేష్, వినయ్, రాహుల్,రమ్య, సురేష్, శ్రీధర్, మంజుల, మాలతి, శ్రీలత, సుశీల, స్వామి, శ్రీలేఖ, రవళి, రాజు, శోభ, శివ, కళ్యాణ్, సాయి, శ్రీనాథ్, వర్షిత, లక్ష్మి, లావణ్య, మేఘన, మమత, భవ్య, యాదమ్మ,, షబానా, విజయ, ఇందిరా, సంగీత, సౌజన్య, అనూష, సంధ్య, లక్ష్మీబాయి,నాచారం డివిజన్ అధ్యక్షులు, బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి కృష్ణారెడ్డి ,మోహన్ , రామ్ రెడ్డి,అశ్వద్ధామ రెడ్డి గారు, ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్,మహేష్ యాదవ్,నూతలపాటి రాజు ,భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి,నెమలి సునీల్ రెడ్డి,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, వెంకటరెడ్డి, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, సంతోష్ రెడ్డి, పూర్ణచంద్రరావు, కే శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, కొంతమంది వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్, శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, అశోక్, క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, ఎం.డి మునీరుద్దీన్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా, ఎం.డి రషీద్, వెంకటేష్, చందు నాయక్, కిషోర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్, ఎం,డి నజీమ్, సిరాజు, ఉమా , భారతమ్మ, లీల, సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత, సుస్మిత, షైనీ బేగం, మరియు నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ కు సన్మానం

**- అమ్మ ఆశీస్సులతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా**
**- మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్**




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు...** శ్రీమాత రేణుక ఎలమ్మ ఆశీస్సులతో పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని మెదక్ పురపాలక వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పురపాలక ఎన్నికలలో విజయం సాధించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,దొంతి లక్ష్మి లను గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్,ఆలయ అధ్యక్షులు అరేళ్ళ విద్యాదర్ గౌడ్ లు శ్రీ మాత రేణుక ఎల్లమ్మ ఆలయంలో శాలువ పూల మాలలతో సన్మానించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ నుండి రాజకీయంగా మొదటి సారి కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించి మెదక్ పురపాలక వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం హర్షనీయం అని అభినందించారు. అనంతరం వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పాటు స్థానిక ఎమ్మెల్యే సహాకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఆలయ అధ్య క్షులు కొండన్ సురేందర్ గౌడ్, ఆలయ అర్చకులు, వెదవ్యాస్,సంఘం బాద్యులు మంగ అశోక్ గౌడ్,శంకర్ గౌడ్,గూడూరి ఆంజనేయులుగౌడ్, దాయర నర్సింలు గౌడ్,వెంకట్ గౌడ్, నాగరాజు గౌడ్,కొండల్ గౌడ్,విక్రమ్ గౌడ్,కుమార్ గౌడ్,సాయా గౌడ్,తో పాటు తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ఉప్పల్ కె కె ఆర్ గార్డెన్స్ లో లావణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించారు. డ్రాలో నిలిచిన స్వప్న , సరళ , మహాలక్ష్మి కి కుట్టు మిషన్లను రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాలు కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తుందన్నారు. చిరు వ్యాపారు లకు, మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాల ను అందిస్తూ చేయూతనిస్తుందన్నారు. సీఎం రేవం త్రెడ్డి మహిళా సాధికారత కోసం అనేక కార్యక్ర మాలను చేపడుతున్నట్టుగా గుర్తు చేశారు. కార్యక్రమ ంలో లావణ్య ఫౌండేషన్ ఫౌండర్ లావణ్య, సంధ్య , టీచర్స్ వాణి, మాధురి, నవనీత, లింగంపల్లి రామకృ ష్ణ, భూసం రంగనాథ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మ ల దేవి రెడ్డి, గోరిగే మహేష్, సురేష్, బాలరాజ్, అలు గుల అనిల్, అల్వాల్ భాస్కర్, ప్రేమ్,పూజారి హను మంతు, మా శెట్టి రాఘవేంద్ర, తుమ్మల రాజేందర్ రెడ్డి, శ్రీనివా స్, మోహన్ నాయక్, ప్రశాంత్ రెడ్డి, బచ్చా రాము, రంగుల శేఖర్, శశికాంత్ రెడ్డి, వంశీ గౌడ్, ఇతరులు పాల్గొన్నారు.

# జక్కన్నపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు తాగునీటీ సమస్యను తీర్చిన గ్రామ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు**
...మెదక్ జిల్లా హావేలీ ఘన పూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతర ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సందర్భంలో తాగునీటి సమస్యలు పరిష్కరించిన గ్రామ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ.మంగళ వారం రోజున జక్కన్నపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం అసౌకర్యాలు ఇబ్బందు లు తలెత్తకుండా దేవాలయం వద్ద తాగునీటీ సమస్యను వార్డు సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ చామంతుల సత్య నారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. వార్డు సభ్యులు గ్రామ పెద్దల సహకారంతో దేవాలయం వద్ద తాగునీటి ఎద్దడి లేకుండా పంపు మోటరుతో సహా పలు సామాగ్రి తెప్పించి బిగించామని ఆయన తెలిపారు.అంగరంగ వైభవంగా జరిగే జాతరకు వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివస్తారని ఆయన తెలిపారు.

# శిక్ష విధించబడిన వ్యక్తుల ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత పై అవగాహన

**- 15 మందికి సామాజిక సేవ శిక్ష**








**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
జీడిమెట్ల, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడిన 15 మందిపై జీడిమెట్ల పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి సామాజిక సేవ చేయాలనే శిక్ష విధించింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల మధ్య గాజులరామారం చౌరస్తా వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిక్ష విధించబడిన వ్యక్తుల ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు, స్థానికులు కలిసి ర్యాలీ చేపట్టారు.మాదకద్రవ్యాలకు నో చెప్పండి", "మీ భద్రత కోసం శిరస్త్రాణం ధరించండి", "రాంగ్ రూట్ ఈజ్ షార్ట్ కట్ టు హెల్" వంటి సందేశాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఇటీవల ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు పెరుగుతున్న నేపథ్యంలో చట్టపరమైన చర్యలతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసే విధంగా ఈ తరహా శిక్షలు అమలు చేయడం ప్రయోజనకరమని పోలీసులు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి సహకారం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరి భద్రత కోసం ఉన్నవేనని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛందంగా నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ముఖ్యంగా యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని పోలీసులు కోరారు.

# 75 సమసత్సరాలు పూర్తి చేసుకున్న ఈ స్ ఐ.




**వస్తావాతెలంగాణా డైలీ న్యూస్ /.**ఈ ఎస్ ఐ సి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు ప్రసంగిస్తు 1952 సంవత్సరంలో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ. ప్రారంభించిన. ఈ సంస్థ ఇప్పటికీ ప్రజలకు సేవలు దిగ్విజయంగా అందిస్తున్న సందర్భంగా యాజమాన్యం ని అభినందించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్వాల్ కూ చెందిన ఈ స్ ఐ కార్మికుని ఆర్ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానం చేశారు.

# గ్రామాభివృద్ధికి సహకరించకుండా అక్రమ కేసులు.. స్వతంత్ర సర్పంచ్‌కు కష్టాలు..!

**టేకులపల్లి, ఫిబ్రవరి 24:** అభివృద్ధికి సహకరించకుండా తమపై అక్రమ కేసులు పెడుతున్నారని టేకులపల్లి మండలంలోని చంద్రుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ సంతోష వాపోయారు. పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తనను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నారని, తన భర్త బానోత్ కిషన్ పై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని సంతోష ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తన బాధను వెళ్లబోసుకున్నారు.చంద్రుతండా పంచాయతీకి చెందిన కొట్టు కిషన్ అనే వ్యక్తి ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో తన భర్తను ఆదివారం తీసుకెళ్ళి సోమవారం సాయంత్రం రిమాండ్ తరలించారని బానోత్ సంతోష చెప్పారు. కొట్టు కిషన్ ఇంట్లోకి తన భర్త వెళ్ళినేను నక్సలైట్ అని గన్ చూపించి డబ్బులు డిమాండ్ చేశాడని అక్రమ కేసు పెట్టారని ఆమె వెల్లడించారు. తన భర్తను అదుపులోకి తీసుకున్న విషయంగానీ, రిమాండ్





తరలిస్తున్నట్లుగానీ పోలీసులు తనకు చెప్పలేదని, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వమన్నా... కోర్టులో చూసుకోండి అని దురుసుగా చెప్పారని సంతోష తెలిపారు. టేకులపల్లి పోలీసులు తనకు సర్పంచ్ అనే గౌరవం కూడా ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు.తన భర్త అక్రమ అరెస్ట్ విషయమై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భార్య లక్ష్మి వద్దకు వెళ్ళినా తమతో ఆమె అసభ్యకరంగా మాట్లాడారని సంతోష ఆరోపించారు. తాము కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ అధికార పార్టీ పెద్దలతో మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారుని ఆమె బాధ పడుతూ చెప్పారు. చంద్రుతండా గ్రామ పంచాయతీలోని భూక్య రాజా, గుగులోత్ మస్కిషన్, రాంజీ, రూప్ల, గన్న, మంగీలాల్, ముత్యాంపాడుకు చెందిన రవి కలిసి తమపై అక్రమకేసులు పెట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. తన భర్త పంచాయతీలో నలుగురికి సహాయం చేయాలనే ఆలోచన ఉన్నవాడని, అందుకే ప్రజలందని తమని గెలిపించారని సంతోష చెప్పారు. గ్రామపంచాయతీలో ఏ కార్యక్రమాలు చేద్దామన్నా తమని కొందరు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా సంతోష పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్ ఆక్టోపస్ - 16 రాష్ట్రాల్లో 104 మంది అరెస్టు



**హైదరాబాద్ :** ఆపరేషన్ ఆక్టోపస్ పేరిట హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఏక కాలంలో 16 రాష్ట్రాల్లో 104 మంది నిందితులను అరెస్టు చేశారు. ఇందులో నిందితులుగా మ్యూల్ ఖాతాదారులు, సరఫరాదారులు, బ్యాంకు అధికారులు ఉన్నారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదు, 152 బ్యాంకు పాస్ పుస్తకాలు, 26 ల్యాప్‌టాప్‌లు, 204 సెల్‌ఫోన్లు, 141 సిమ్‌లు స్వాధీనం చేసుకున్నారు.తీవ్రంగా పరిగణించి ఆపరేషన్?కు రూపకల్పన : ఇటీవల కాలంలో పెట్టుబడుల పేరుతో మోసాలు, ట్రేడింగ్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయక ప్రజలను భయపెట్టి వారి కష్టార్జితాన్ని అవలీలగా దోచుకుంటున్న ఘటనలు పెరగడంసైబర్ నేరగాళ్లు ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, వారిని మానసికంగా వేధిస్తూ బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ఆపరేషన్ ఆక్టోపస్ పేరు మీదుగా చర్యలు చేపట్టారు.ఆపరేషన్ ఆక్టోపస్ పేరిట హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఛేదించారు. మొత్తం 16 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించి 104 మంది నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.10 రోజుల పాటు ఏకకాలంలో దాడులు : అరెస్టైన వారిలో మ్యూల్ అకౌంట్ ఖాతాదారులు, అకౌంట్ సరఫరాదారులు, బ్యాంక్ అధికారులు ఉన్నారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 234 డెబిట్, క్రెడిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. 32 ప్రత్యేక బృందాలు 10 రోజుల పాటు ఏక కాలంలో ఈ దాడులు నిర్వహించారు. మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లోని సైబర్ నేరాల హాట్‌స్పాట్‌లలో ఈ దాడులు జరిగాయి.దేశవ్యాప్తంగా నమోదైన కేసులతో సంబంధాలు : ఇందులో భాగంగా బాధితుల సొమ్మును మళ్లించడానికి ఉపయోగించిన 151 మ్యూల్ బ్యాంక్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. నిందితుల్లో 86 మంది మ్యూల్ ఖాతాదారులు, 17 మంది ఖాతా సరఫరాదారులు, నేరగాళ్లతో కుమ్మక్కై నకిలీ ఖాతాలను తెరవడంలో సహకరించిన బంధన్ బ్యాంకుకు చెందిన రిలేషన్‌షిప్ మేనేజర్ స్థాయి వంటి వ్యక్తులు అరెస్టైన వారిలో ఉన్నారు.నిందితులకు దేశవ్యాప్తంగా నమోదైన 1,055 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధం ఉందని పోలీసులు గుర్తించడం గమనార్హం. ఈ మోసాల్లో మొత్తం రూ.127 కోట్ల మేర బాధితులు నష్టపోయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆపరేషన్ మొత్తం జాయింట్? పోలీసు కమిషనర్ విజయ్ కుమార్, సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు పర్యవేక్షణలో కొనసాగింది. ఈ ఆపరేషన్ నిర్వహించిన వారిని హైదరాబాద్ నగర పోలీసు కొత్వాల్ వీసీ సజ్జనార్ అభినందించారు.ఆపరేషన్ ఆక్టోపస్ అనేది దేశవ్యాప్తంగా సైబర్ మోసాల నెట్‌వర్క్‌లను నిర్వీర్యం చేయడానికి రూపొందించిందని సీపీ సజ్జనార్? పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో, పెట్టుబడి మోసాలు, ట్రేడింగ్ మోసాలు డిజిటల్ అరెస్ట్ మోసాలకు బాధితులు బలైపోతున్న కేసులు పెరిగాయని దీని ఫలితంగా వారు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోయారని అన్నారు. అనుమానం లేని పౌరుల నమ్మకాన్ని దోచుకుంటూ, సైబర్ మోసగాళ్లు మోసపూరితంగా వ్యవహరించడం, బెదిరింపులకు గురిచేసి బలవంతంగా తమ బ్యాంకు ఖాతాలను దోచుకుంటున్నారని తెలిపారు.ఇతర రాష్ట్రాల్లో విభిన్న కార్యాచరణ సవాళ్లను నావిగేట్ చేయగల తమ పోలీసుల సామర్థ్యం, చట్ట సంస్థలతో సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడం కచ్చితమైన దాడులను అమలు చేయడం వృత్తిపరమైన పోలీసింగ్?కు అత్యున్నత ప్రమాణాలుగా ఉంటాయన్నారు.

# అంతుచిక్కని వైరస్‌తో 72 పులుల మృత్యువాత - నెహ్రూ జూపార్క్‌లో హై అలర్ట్




**హైదరాబాద్:** మహానగరంలోని నెహ్రూ జూలాజికల్? పార్క్?లో అధికారులు హై అలర్ట్? ప్రకటించారు. తాజాగా అన్ని మూగజీవుల ఆవాసాల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. గతంలో కొవిడ్? మహమ్మారి వ్యాప్తి సమయంలో అనుసరించిన ప్రొటోకాల్?ను మళ్లీ ఇప్పుడు అమలు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా పులుల ఆవాసాల వద్ద ప్రత్యేక చర్యలు ప్రారంభమయ్యాయి. ఆవాసాల్లోని ఇసుకను తీసేసి, అక్కడ కొత్త ఇసుకను వేస్తున్నారు. అలాగే గోడలకు సున్నం వేయడం, గదుల చుట్టూ సోడియం హైపో క్లోరైట్? ద్రావణాన్ని పిచికారీ చేయడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.జూ పార్క్?లో అప్రమత్తమైన వైద్యాధికారులు : ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే థాయ్?లాండ్?లోని ప్రైవేటు జూపార్కులో ఇటీవల దాదాపు 72 పులులు మరణించాయి. వాటికి అంతుచిక్కని వైరస్? సోకడంతో ఒక్కసారిగా అక్కడ పులులన్నీ మరణించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్? నెహ్రూ జూ పార్క్? కూడా అప్రమత్తమైంది. క్యూరేటర్? జె.వసంత ఆదేశాలతో వైద్యాధికారులు సంరక్షణ చర్యలు చేపట్టారు. పులుల ఆవాసాలు, సందర్శన కేంద్రాల్లో క్రిమి సంహారక మందులను పిచికారీ చేస్తున్నారు. అలాగే పక్షులకు కూడా రోగ నిరోధకతను పెంచే మందులను అందజేస్తున్నామని పేర్కొన్నారు.జూలోకి త్వరలో మాండ్రిల్? : నెహ్రూ జూ పార్కులో త్వరలో రంగుల తిలకం దిద్దిన మాదిరి ఉండే నామాల కోతులు మాండ్రిల్? సందడి చేయనున్నాయి. జంషెడ్?పూర్? జూ నుంచి జంతువుల బదిలీలో భాగంగా వారం క్రితం రెండు మగ నామాల కోతులను ఇక్కడికి తెప్పించారు. వీటికి బదులుగా జంషెడ్?పూర్? జూకు ఆఫ్రికన్ జాతి ఆడ, మగ సింహాలను పంపించారు.దత్తత కార్యక్రమానికి విశేష స్పందన : ఈ జూ పార్క్?లో మొత్తం ఇప్పటి వరకు 62 మంది కలిసి 89 జంతువులను దత్తత తీసుకున్నారు. ఈ దత్తత కాలం ఒక ఏడాది పాటు ఉంటుంది. లేదంటే మీరు మళ్లీ కొనసాగించాలంటే ఆ దాన్ని రెన్యూవల్? చేసుకోవచ్చు. దత్తత తీసుకున్న వారికి ఆదాయపు పన్ను చట్టం 80జీ కింద పన్ను మినహాయింపు సౌకర్యం కూడా ఉంది. దీంతో పాటు దత్తత తీసుకున్న వారికి ఉచిత ప్రవేశ టికెట్లు, గెస్ట్? హౌస్? వసతి వంటి మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయి. ఇలా ప్రతి సంవత్సరం 50 నుంచి 80 మంది వరకు జంతువులను దత్తత తీసుకుంటున్నారని క్యురేటర్? వసంత అన్నారు. దత్తత తీసుకోవాలనుకునే వారు జూపార్క్? అధికారిక వెబ్?సైట్? ద్వారా లేదా నేరుగా జూపార్క్?ను సంప్రదించి ఆన్?లైన్?, చెక్?, డీడీ రూపంలో చెల్లింపులు చేయవచ్చన్నారు. ఇలా వన్యప్రాణి సంరక్షణలో ముందడుగు వేస్తున్న నెహ్రూ జూలాజికల్? పార్క్? జంతు దత్తత కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఒక్కొక్క జంతువుకి ఒక్కో ఖర్చు : పార్క్?లో ప్రతి జంతువుకు మెయింటెనెన్స్?కు అయ్యే ఖర్చు వేరుగా ఉంటుంది. ఏనుగు, జిరాఫీ వంటి భారీ జంతువులకు రోజుకు రూ.5000 వరకు వ్యయం కాగా, అదే సంవత్సరానికి అయితే సుమారుగా అక్షరాల ఐదు లక్షల రూపాయాల వరకు ఖర్చు ఉంటుంది. ఇంక పులి, సింహాలకు రోజుకు రూ. 2000 చొప్పున అదే ఏడాదికి అయితే రూ. 3 లక్షల వరకు ఖర్చు అవుతుంది. రైనో, హిప్పోలకు ఏడాదికి అయ్యే ఖర్చు రూ. 2 లక్షలు, వైల్డ్? డాగ్?, వోల్ఫ్?, స్మాల్? క్యాట్?లకు ఏటా రూ. లక్ష, అలాగే మొసళ్లు, పక్షులు, పాములు వంటి జంతువులకు ప్రతి ఏటా రూ. 50,000 వరకు వ్యయం అవుతుంది.

# రెండు నెలల పసి పిల్లాడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపిన ఓ కసాయి తల్లి





**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని బౌరంపేట్ ప్రాంతంలో రెండునెలల పసిబిడ్డ మృతిచెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శిశువు మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం, మధ్యప్రదేశ్ రాష్ట్రం సాగర్ జిల్లాకు చెందిన రాజేంద్ర ఆదివాసీ (21) బౌరంపేట్ లోని సనారెల్లి అపార్ట్మెంట్స్ నిర్మాణ ప్రాంగణంలో కార్మికుడిగా పనిచేస్తూ, అదే ప్రదేశంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక క్యాంప్ గదిలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అతనికి భార్య మమత అహిర్వార్ (20), రెండునెలల కుమారుడు ఉన్నారు. కాగామంగళవారం ఉదయం పనికి వెళ్లిన రాజేంద్ర, ఉదయం 11 గంటలకు గదికి తిరిగి వచ్చేసరికి తన భార్య రెండు నెలల కుమారుడిని కట్టెల పొయ్యిపై కాల్చడం గమనించాడు. వెంటనే భార్యను పక్కకు నెట్టి కుమారుడిని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని , దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. 100 డయల్ కాల్ అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసిన పోలీసులు, శిశువు మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. తల్లి మమత అహిర్వార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కుటుంబంలో ఇటీవల జరిగిన కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, కుమారుడు రోజు ఏడుస్తూ మమతాను ఇబ్బంది పెట్టడం వంటి తదితర అంశాలపై కూడా పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం.శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. నిర్మాణ ప్రాంగణంలో కార్మికుల నివాస పరిస్థితులు, భద్రతా ప్రమాణాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఘటనతో బౌరంపేట్ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

# గట్టు మైసమ్మ అండర్‌పాస్ పనులపై ఎంపీ ఈటెల రాజేందర్ పరిశీలనా

**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలనిఆదేశం**

**- పాల్గొన్నా ఏనుగు సుదర్శన్ రెడ్డి.**





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్**

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని గట్టు మైసమ్మ దేవాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న అండర్‌పాస్ బ్రిడ్జి పనులపై స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను పరిగణనలోకి తీసుకున్న ఈటెల రాజేందర్ ఈరోజు స్వయంగా అక్కడికి విచ్చేసి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానికులు అండర్‌పాస్ నిర్మాణం ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఈటెల రాజేందర్, నిర్మాణ పనులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.అలాగే అండర్‌పాస్ నిర్మాణంలో స్థానిక ప్రజల అవసరాలు, భద్రత మరియు సౌకర్యాలు ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి ఉండాలని, ప్రజల సహకారంతో పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్ మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గొంగల్ల బాలేష్, పాల్గొని, అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు అనుకూలంగా పనులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎంపీ ఈటెల రాజేందర్ గారికి తమ సమస్యలను తెలియజేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ గారి ప్రత్యక్ష పరిశీలనతో అండర్‌పాస్ పనులు వేగవంతం అవడంతో పాటు, ప్రజల సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి,

**- లేదంటే ఉద్యమమే.**

**- మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని జర్నలిస్టులు కనబడడం లేదా ?**

**- తెలంగాణ కోసం పోరాడిన వాళ్లం.**

**జర్నలిస్టులకోసం మరో ఉద్యమం చేస్తాం: అల్లం నారాయణ**

**- ప్రమాద బీమా సొమ్ము చెల్లించండి: ఆస్కాని మారుతి సాగర్**




**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్:**

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇచ్చి హెల్త్ పాలసీ అమలు చేయాలని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హెల్త్ కార్డును, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం టీయూడబ్ల్యూ జే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి కాక ముందే, ఉద్యమ సమయంలో తను జర్నలిస్టులకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డును జి ఓ 64 రూపంలో తీసుకువచ్చి కార్డులు ఇచ్చి అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో చెల్లు బాటు అయ్యేలా అమలు చేశారని అల్లం నారాయణ చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం హాయంలో జర్నలిస్టులకు ఇచ్చిన క్యాష్ లెస్ హెల్త్ కార్డు వల్ల జర్నలిస్టులకు కోట్లాది రూపాయల వైద్య సహాయం అందిందని ఆయన గుర్తు చేశారు. అదే కార్డు ఇప్పటి వరకు నిమ్స్ వంటి హాస్పిటల్స్ లో చెల్లుతుందని అన్నారు. నిన్న కేబినెట్ మీటింగ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు స్కీమ్ లో జర్నలిస్టుల విషయం లేక పోవడం అత్యంత బాధాకరం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు గత ప్రభుత్వం కంటే మెరుగైన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా జర్నలిస్టులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని అన్నారు. కొత్తగా ఏమీ ఇవ్వకపోగా, ఉన్న అక్రెడిటేషన్ కార్డులలో కోత విధించడం, ఉన్న హెల్త్ కార్డును కూడా తీసివేయడం అత్యంత శోచనీయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులు కనబడం లేదా? అని ప్రశ్నించారు. అసలు మీ దృష్టిలో జర్నలిస్టులు ఉన్నట్టా...? లేనట్టా....? అని అల్లం నారాయణ ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డును అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈ హెచ్ ఎస్ మాదిరిగా ఇప్పటికే ఉన్న జె హెచ్ ఎస్ ను కూడా కొనసాగించాలన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జర్నలిస్టుల ఉద్యమం ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు పోరాడిన వాళ్లం, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం మరోసారి పోరాడుతామని అయిన హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్న టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పై కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది అన్నారు. ఒక వైపు అక్రెడిటేషన్ కార్డులలో కోత, మరో వైపు ఉన్న హెల్త్ కార్డును కూడా తొలగించడం దారుణం అన్నారు. గత ప్రభుత్వంలో లాగే జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు అమలు చెయ్యాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఉద్యమిస్తారని మారుతీ సాగర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి 20 లక్షల బీమా సొమ్ము వచ్చేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం గత ప్రభుత్వం జి ఓ నెంబర్ 22 తో జర్నలిస్టులకు, ఆటో డ్రైవర్లకు, హోమ్ గార్డులకు అమలు చేసిన 5 లక్షల ప్రమాద బీమా పాలసీని ప్రీమియం కట్టి మరీ రెన్యువల్ చేయకపోవడం దారుణమన్నారు.ఈ విషయంలో ఇప్పటికే వారు కూడా ఆందోళన బాట పట్టారనే విషయాన్ని గుర్తు చేస్తూ వెంటనే బీమా ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి పి.యోగనంద్, హైదరాబాద్ నగర ఇంచార్జ్ యార నవీన్ కుమార్, టీయూ డబ్ల్యూ జే నగర కోశాధికారి బాపు రావు, కేబుల్ చానెల్స్ జర్నలిస్టుల జేఏసీ నేత కడకంచి వెంకటేష్, టీయూ డబ్ల్యూ జే నేత లాయక్ పాషా తదితరులు పాల్గొన్నారు.